www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 31 ఆగస్టు 2023
5
కాకినాడ



టెన్త్ ఫెయిలైన వారికి మార్చిలో అవకాశం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఈ మార్చిలో టెన్త్ ఫెయిల్ అయిన విద్యార్థులు 2023-24 మార్చిలో పబ్లిక్ పరీక్షలు రాసేందుకు విద్యాశాఖ అనుమతి ఇచ్చినట్లు సామర్లకోట ఎంఇఒ వై శివరామకృష్ణయ్య చెప్పారు. విద్యార్థులు సెప్టెంబర్ 15 లోగా ఫీజు చెల్లించాలన్నారు. ఈ మేరకు స్కూళ్లల్లో ఫీజులు స్వీకరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు వచ్చాయన్నారు. రూ.50 అపరాధ రుసుముతో సెప్టెంబర్ 20 వరకు, రూ.500 ఫైన్‌తో సెప్టెంబర్ 30 వరకు ఫీజు చెల్లించవచ్చునన్నారు. మూడు సబ్జెక్టుల వరకు రూ.110, మూడు సబ్జెక్టులు దాటితే రూ.125 ఫీజు చెల్లించాలని ఎంఇఒ వివరించారు. ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని పరీక్ష తప్పిన విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర, రాష్ట్ర విధానాలపై సిపిఎం సమరభేరి

కేంద్ర బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, నిరుద్యోగం అధిక ధరలు విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సిపిఎం సమరభేరి మోగించింది. జిల్లావ్యాప్తంగా బుధవారం పార్టీ ఆధ్వర్యాన ఆందోళనలు చేపట్టారు. ప్రజల నుంచి సంతకాలు సేకరించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం జిల్లా నాయకులు దువ్వా శేషబాబ్జి సిపిఎం సమరభేరి ప్రచార ఉద్యమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మోడీ అధికారంలోకి వచ్చాక రూ. 60ఉన్న పెట్రోల్ ధర రూ.112 అయ్యిందని, రూ. 400 ఉన్న గ్యాస్ సిలిండర్ రూ.1200కు చేరిందని, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, అందుకు తగిన విధంగా ప్రజల ఆదాయాలు పెరగలేదన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రగల్భాలు పలికి ఆచరణలో ఉన్న ఉపాధి కూడా లేకుండా చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వివిధ రూపాల్లో భారీగా విద్యుత్ ఛార్జీలు పెంచివేస్తోందనాన్రు. ఈ నేపథ్యంలో సిపిఎం సమరభేరి కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని, సంతకాలు చేయాలని కోరారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, మాట్లాడుతూ సెప్టెంబర్ 1న సచివాలయాల్లో వినతి పత్రాలు సమర్పిస్తామని, 3న సుందరయ్య భవన్‌లో నిరుద్యోగులతో సమావేశం ఏర్పాటు చేస్తామని, 4న కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు మలకా వెంకటరమణ, దుంపల ప్రసాద్, నాయకులు చంద్రమళ్ల పద్మ, నర్ల ఈశ్వరి, మేడిశెట్టి వెంకట రమణ, పాలిక రాజేంద్రప్రసాద్, పెండెం సూర్యారావు, రాణి, విజయ్, రాజు, సాయి, వీరబాబు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక మెయిన్ రోడ్డు వినాయకుడి గుడి సెంటర్లో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు సిరపరపు శ్రీనివాస్ మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బుడత రవీంద్ర సంతకంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గూనూరు వెంకటరమణ, సిపిఎం నాయకులు గరగపాటి పెంటయ్య, యాసలపు రమేష్, కూనిరెడ్డి అప్పన్న, కేదారి నాగు, రొంగల వీర్రాజు, సుబ్బలక్ష్మి, దారపురెడ్డి కృష్ణ, డి.క్రాంతి కుమార్, చల్లా విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు. **కోటనందూరు** సిపిఎం తుని మండల కార్యదర్శి నక్కల శ్రీనివాస ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. తుని గొల్లప్రోలు సెంటర్, రామా టాకీస్, గర్ల్స్ హైస్కూల్ ప్రధాన కోడలిలో ప్రజలు, విద్యార్థులకు, వస్త్ర దుకాణస్తులకు విస్తతంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరి, సాక్షి రమేష్, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు. **తాళ్లరేవు** సమరభేరి పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి సిపిఎం పార్టీ మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వర రావు ఆవిష్కరించారు. అనంతరం ప్రజాసంఘాల భవనం వద్ద నుంచి పార్టీ పార్టీ జెండాలు చేతబూని తాళ్ళరేవు గ్రామంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.తణుకు రాజు, ఎన్.త్రిమూర్తులు, పి.సింహాచలం, సత్యనారాయణ, దడాల అబ్బులు, సంతోష్ కుమార్, నేల అన్నవరం, సుబ్బరాజు, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **కరప** మండలం గొర్రిపూడి, గురజనాపల్లిలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాదం మోడీ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో, ధరలు అదుపు చేయడంలో ఘోరంగా విఫలమయ్యిందన్నారు. కార్పొరేట్లు, బడా పెట్టుబడిదారులకు రూ.లక్షల కోట్లు రాయితీలు ఇచ్చి పేద మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతోందన్నారు.



కాకినాడలో సమరభేరిని ఉద్దేశించి మాట్లాడుతున్న శేషబాబ్జి


కరపలో..



పెద్దాపురంలో..



తాళ్లరేవులో..


తునిలో..

జిపిఎస్‌కు వ్యతిరేకం : ఎంఎల్‌సి ఐవి


ప్రజాశక్తి-కాకినాడ

ఎటువంటి ప్రజాస్వామిక చర్చా జరగకుండా, జిపిఎస్‌లో ఏముందనే విషయం ఉద్యోగులకు వివరించకుండా ఏకపక్షంగా ప్రభుత్వం జిపిఎస్ విధానాన్ని తీసుకురావడానికి ప్రయత్నించడం దారుణమని జిపిఎస్ విధానాన్ని సిపిఎస్ ఉద్యోగులతో పాటు ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ వ్యతిరేకిస్తుందని ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. మంగళవారం జిపిఎస్‌పై జరిగిన మంత్రుల కమిటీ సమావేశానికి ప్రభుత్వ అనుకూల సంఘాలు మాత్రమే హాజరయ్యాయన్నారు. జిపిఎస్‌ను వ్యతిరేకించే సంఘాలు ఆ సమావేశానికి హాజరు కాలేదన్నారు. జిపిఎస్ మీద ఆర్డినెన్స్ తీసుకురావడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పడాన్ని ఎంఎల్‌సి ఐవి తీవ్రంగా తప్పు పట్టారు. ఇప్పటివరకు సిపిఎస్ ఉద్యోగులు అంతా ముఖ్యమంత్రి జగన్ మాటకి కట్టుబడి ఉంటారని, సిపిఎస్ రద్దు అవుతుందని ఆశించారన్నారు. అయితే ప్రభుత్వ విధానం జిపిఎస్ అని ఆర్డినెన్స్ తీసుకురావడానికి ప్రయత్నించడం ద్వారా స్పష్టమైందన్నారు. సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వం మాట తప్పి మోసం చేసిందని విషయం అర్థమైంది అన్నారు. సిపిఎస్ రద్దు చేయాలనే ఉద్యోగ ఉపాధ్యాయులందరూ కూడా జిపిఎస్ వ్యతిరేకిస్తున్నారని దీనిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి ఎన్నికలలో లాభపడి నాలుగేళ్లు గడిచిన తర్వాత జిపిఎస్ మా విధానం అంటే మోసం చేయడం, మాట తప్పడం, సిపిఎస్ ఉద్యోగులను ముంచేయడం తప్ప మరొకటి కాదన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఈ ఆర్డినెన్స్‌ను ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల వచ్చేవరకు సమయం ఉంది కాబట్టి పనరాలోచించుకోవాలన్నారు. లేదంటే సిపిఎస్ ఉద్యోగులు చేసే ఉద్యమాన్ని తీవ్రంగా ముందుకు తీసుకువెళతారని,వారి పోరాటాన్ని పిడిఎఫ్ బలపరుస్తుందని ఎంఎల్‌సి ఐవి హెచ్చరించారు.

వైద్య నిర్మాణ రంగంలోకి బిటిఐఇఐ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

యునైటెడ్ కింగ్‌డం స్కాట్లాండ్ దేశానికి చెందిన బిటిఐఇఐ సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో ఆసుపత్రులను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇంతకాలం స్కాట్లాండ్ దేశంలో రియల్ ఎస్టేట్, వేర్ హౌసింగ్ వంటి రంగాల్లో రాణించిన బిటిఐఇఐ కాకినాడ జిల్లాలో ఆసుపత్రుల నిర్మాణ రంగంలోకి ప్రవేశించింది. దీనికి సంబంధించిన వివరాలను బుధవారం కాకినాడ జిఆర్టి గ్రాండ్ హోటల్లో వెల్లడించారు. ఈ సందర్భంగా బిటిఐఇఐ డైరెక్టర్ నీల్ లాల్ మాట్లాడుతూ తమ పూర్వీకులు దేశంలోని పంజాబ్ రాష్ట్రానికి చెందిన వారని, తాను స్కాట్‌లాండ్‌లో స్థిరపడినట్లు చెప్పారు. కాకినాడ జిల్లాలో ఆసుపత్రులు నిర్మించాలని తలచామన్నారు. కాకినాడ పరిసరాల్లో మూడు ప్రదేశాలను ఎంపిక చేస్తామని వాటిలో ఒకచోట ఈ ఆసుపత్రులు సముదాయాన్ని నిర్మిస్తామన్నారు. అనంతరం దీనికి సంబంధించిన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ సమావేశంలో ప్రతినిధులు పంతం సందీప్, రాజా రత్నకుమార్ కర్రి, పూజ పాల్గొన్నారు.


ఎంఒయు కుదుర్చుకుంటున్న ప్రతినిధులు




పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఫారెస్టు సిబ్బంది, విద్యార్థులు

'ఆదిత్య'లో అంతర్జాతీయ వేల్ షార్క్ డే

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వేల్ (బొక్కు సొర) షార్క్ డే సంరక్షణాదినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ పర్యావరణం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి ప్రవర్తించాలని, మానవ తప్పిదాల వల్ల ప్రకృతి వనరులు దెబ్బతింటున్నాయన్నారు. ఆవరణ వ్యవస్థలో ప్రతి జీవి ప్రముఖమైనదేనని, వ్యర్థ పదార్థాల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. కాకినాడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి.సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు, వాటి పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు, పరీవాహక ప్రాంతాలు గురించి విద్యార్థులకు వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం అందరి బాధ్యత అని, తద్వారా కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలని , సముద్ర తీరాన్ని రక్షించాలని, సముద్ర జీవుల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ కాకినాడ కో ఆర్డినేటర్ కేసరి శ్రీనివాసరావు సొర చేప సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పర్యావరణవేత్త ఎన్.బలరాం పర్యావరణ హిత పాటలను పాడి విద్యార్థులకు అవగాహన కలిగించారు. అనంతరం సొర చేప సంరక్షణ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. గత వారం రోజులుగా సముద్ర తీర గ్రామాలలో ప్రజలకు సొర చేప సంరక్షణకై అవగాహన కార్యక్రమాలను నిర్వహించిన ఫారెస్ట్ అధికారులను రేంజ్ ఆఫీసర్ టి.సత్యనారాయణ అభినందించి జ్ఞాపికలను అందించారు. అనంతరం కళాశాల బాస్కెట్ బాల్ మైదానంలో ఏర్పాటు చేసిన సొర చాప నమూనాను విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ ఎం.నాగార్జున, ఎస్.వీరభద్రరావు, వైల్డ్ లైఫ్ బయాలజిస్ట్ డి.మహేష్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్, అటవీ శాఖ అధికారులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జి ఎన్.మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, దివాకర్ రావు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'




యోగాసనాలు ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులను ఆటల్లో ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి పాఠశాలలో విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఇఒ ఇ.ప్రభాకర్ శర్మ అన్నారు. బుధవారం స్థానిక లూథరన్ హైస్కూల్లో పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని పెద్దాపురం మండలం, సామర్లకోట మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో నైపుణ్యం సంపాదించే విధంగా ప్రోత్సహించాలన్నారు. సామర్లకోట ఎంఇఒ పుల్లయ్య మాట్లాడుతూ క్రీడల్లో వచ్చిన నూతన విధి విధానాలు, స్కూల్ గేమ్స్, క్రీడా పోటీలు నిర్వహణ వంటి అంశాలను వివరించారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు యోగాసనాలు ప్రదర్శించారు. ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్ కార్యదర్శి వరసదనం, సహాయ కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఎపియస్ఆర్‌టిసి తుని డిపో పరిసర ప్రాంత ప్రయాణికుల సమస్యలపై గురువారం మధ్యాహ్నం 2.00 నుంచి 3.00 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం ఏర్పాటు చేసినట్టు డిపో మేనేజర్ ఎ.కిరణ్ కుమార్ తెలిపారు. సమస్యలను తెలిపేందుకు 7382781490 నెంబర్‌కు ఫోన్ చేయాలని, ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలనికిరణ్ కుమార్ తెలిపారు.

నవోదయకు అభిలాష్ అర్హత

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రతిష్టాత్మక కేంద్రీయ విద్యాసంస్థ జవహర్ నవోదయలో ప్రవేశానికి ఏలేశ్వరంలోని అంబేద్కర్ నగర్ ఎంపిపి పాఠశాల విద్యార్థి పిల్లల అభిలాష్ అర్హత సాధించినట్లు పాఠశాల హెచ్ఎం కె.కృపావల్లి తెలిపారు. నవోదయకు అర్హత సాధించిన విద్యార్థి అభిలాష్‌కు శిక్షణ ఇచ్చిన తరగతి ఉపాధ్యాయురాలు కె.దేవదేవి, విద్యార్థిని ఎంఇఒ అబ్బాయి, విద్యాశాఖ అధికారి వరలక్ష్మి, ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ సభ్యులు, యుటిఎఫ్ నాయకులు అభినందించారు.

సూరిబాబు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి- రౌతులపూడి

ఇటీవల మరణించిన టిడిపి సీనియర్ నాయకుడు పల్లి సూరిబాబు కుటుంబాన్ని టిడిపి ప్రత్తిపాడు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరుపుల సత్యప్రభ బుధవారం ఎ.మల్లవరంలోని ఆయన స్వగ్రహానికి వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో పైల సాంబశివరావు, మాజీ ఎంపిపి భాస్కర్ బాబు, ఎంపిటిసి సోమ రౌతు రవి ఉన్నారు.


దరఖాస్తులను పరిశీలిస్తున్న కమిషనర్

పారదర్శకంగా క్లెయిమ్‌ల విచారణ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఇంటింటికి ఓటర్ల సర్వేలో భాగంగా ఫారం -7 ద్వారా వచ్చిన ఓట్ల తొలగింపు క్లెయిమ్‌ల వాస్తవికతను నిర్ధారించడంలో బిఎల్ఒలు మరింత ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్, సిటీ నియోజకవర్గ ఇఆర్ఒ సిహెచ్.నాగ నరసింహారావు సూచించారు. బుధవారం ఆయన 11, 21, 23, 29, 55, 71, 74, 116, 119, 123 పోలింగ్ స్టేషన్ల పరిధిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఐదు కన్నా ఎక్కువ ఓట్ల తొలగింపునకు సంబంధించి వచ్చిన ప్రతిపాదనలపై విచారించారు. వచ్చిన క్లెయిమ్‌ము వాస్తవికతను నిర్ధారించుకున్నారు. ఫారం-7 ద్వారా వచ్చిన దరఖాస్తులపై కూడా ఆయన ఆరా తీశారు. ఎటువంటి ఫిర్యాదులు, పొరపాట్లకు ఆస్కారం లేకుండా క్లెయిమ్ల విచారణను మరింత పారదర్శకంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అక్టోబర్‌లో విడుదలయ్యే మొదటి ముసాయిదా లోపుగా ఈ మొత్తం ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆయా బిఎల్ఒలు, సూపర్‌వైజర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలోని బిఎల్వోలు, సూపర్వైజరి అధికారులు ఉన్నారు.


డిజిటల్ రిజిస్ట్రేషన్ విధానం రద్దు చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్, సామర్లకోట రూరల్

ప్రజల స్థిరాస్తులకు భద్రత, రక్షణ లేని విధానంలో రూపొందిన డిజిటల్ రిజిస్ట్రేషన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ దస్తావేజుల లేఖరులు బుధవారం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానాన్ని తీసుకువచ్చి లేఖర్లను రోడ్లు పాలు చేస్తోందన్నారు. సబ్ రిజిస్ట్రర్ కార్యాలయ పరిధిలో ఉపాధి పొందుతున్న లేఖర్లకు అలాగే ప్రజల భూములు, ఆస్తులకు రక్షణ కల్పించే పాత రిజిస్ట్రేషన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. కాకినాడలోని ఈ కొత్త ప్రైమ్ 2.0 విధానంలో రిజిస్ట్రేషన్ వల్ల అమ్మకందారులకు, కొనుగోలుదారులకు, భూ యజమానులకు ఎటు వంటి రక్షణ ఉండకపోగా వారికి నష్టం కలిగిస్తుందని చెప్పారు ఈ విధానాన్ని మార్పు చేయాలని పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్ చేయాలని బుధ, గురువారాల్లో పెన్‌డౌన్ చేస్తున్నట్లు చెప్పారు. దీనికి కొనుగోలు, అమ్మకం దారులు సహ కరించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే తమ అభిప్రా యాన్ని మార్చుకొని పాత విధానాల్లో రిజిస్ట్రేషన్ చేస్తూ ఐదు లక్షల లేఖర్ల కుటుంబాలకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ నిరసనలో రాష్ట్ర లేఖరుల సంఘం అధ్యక్షుడు బిజె ప్రసాద్, కాకినాడ జిల్లా అధ్యక్షుడు చోడపునీడి గోవిందు, కార్యదర్శి గీసాల శ్రీను, కాకినాడ సిటీ అధ్యక్షుడు జాడ అప్పలరాజు, లేఖర్లు వివివి సత్యనారాయణ, సత్య ప్రసాద్, పివివి రమణ, డీజే మోహన్ రావు, సత్తిబాబు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖర్ల సంఘం ఆధ్వర్యంలో సామర్లకోట రూరల్‌లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. దస్తావేజు లేఖర్ల స్టీరింగ్ కమిటీ చైర్మన్ మల్యాల సీతాపతిరావు మాట్లాడుతూ 2.0 దస్తావేజుల రిజిస్ట్రేషన్ల ప్రకారం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేపడితే అనేక ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఈ పద్ధతిలో ఆస్తిని కొనుగోలు, అమ్మకాలు చేసిన వారికి లీగల్ సమస్యలు తలెత్తుతాయఅన్నారు. 2.0 సాఫ్ట్‌వేర్‌లో రక్షణ ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో లేఖర్ల సంఘం గౌరవాధ్యక్షుడు గోగు అప్పారావుచ కార్యదర్శి పేకేటి చినపుత్రయ్య, సుతి వెంకట్, షేక్ లాల్ మహమ్మద్, తుమ్మల సూరిబాబు, బిఎన్‌వి.ప్రసాద్, దిట్ట కవి వెంకటచలపతి, మామిడాల రాజేశ్వరరావు, వి.సుబ్బారావు, గొల్ల అబ్బాయి, పేకేటి రమేష్, గొంచాల బాబులు తదితరులు పాల్గొన్నారు.


కాకినాడలో..


సామర్లకోటలో..

ఘనంగా రక్షాబంధన్..

ప్రజాశక్తి - తాళ్లరేవు, యు.కొత్తపల్లి

మండలంలో రక్షా బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌కు రాఖీ కట్టడానికి యానిమేటర్లు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు, పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. ఎంపిపి రాయుడు సునీత ఎంఎల్ఎ సతీష్ కుమార్‌కు రాఖీ కట్టి స్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమంలో రేవు మల్లేశ్వరి, కాపవరపు శ్రీదేవి, పెయ్యల మంగేశ్, వారా సూర్య కుమారి, మల్లాడి నూకరత్నం, పోతుల రత్నకుమారి, వాలంటీర్లు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పిఠాపురం మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా యు.కొత్తపల్లి మండలం కొండవరం పంచాయతీ శివారు సొంటివారి పాకలులో మా భవిష్యత్తుకి గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న వర్మకు గ్రామ మహిళలు రాఖీలు కట్టి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారంటి సూపర్ సిక్స్ కార్యక్రమాలు, మహాశక్తి ద్వారా మహిళలకు అందే పథకాలు తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం ఉచిత బస్సు ప్రయాణం గురించి అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అనిసెట్టి సత్యానందరెడ్డి, గాది రాజుబాబు, వేమగిరి రాంబాబు, కటారి రాజుబాబు, బత్తుల చైతన్య రాజేష్, గాది సత్తిపండు, కురాకుల సుధాకర్, వాసంశెట్టి నరసింహ మూర్తి, గుత్తుర్తి రమణ, గుత్తుర్తి శ్రీను పాల్గొన్నారు.


తాళ్లరేవులో ఎంఎల్ఎ పొన్నాడకు అభినందన


వర్మకు రాఖీలు కడుతున్న మహిళలు


సహాయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దొరబాబు

ఆరోగ్యశ్రీ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ప్రాంతీయ ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ప్రారంభించారు. అనంతరం దొరబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు. పేదలకు వైద్య సేవలు అందించడంలో భాగంగా ఆరోగ్యశ్రీలో అదనంగా అనేక రోగాలను చేర్చారన్నారు. ఈ కేంద్రానికి వచ్చిన వారందరికీ ఆరోగ్య మిత్రలు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్యకుమారి, మున్సిపల్ కౌన్సిలర్లు విడదాసరి రాజా, పప్పుల దుర్గారావు, కో ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ, ఆరోగ్య మిత్ర మార్నీడి శేఖర్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి-చాగల్లు

మోటార్ సైకిల్ అదుపుతప్పి కిందపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వద్ధురాలు సోమవారం రాత్రి మతి చెందినట్లు చాగల్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం కొవ్వూరు మండలం పంగిడి గ్రామానికి చెందిన ఎం.గంగమ్మ (60) ఈ నెల 25న బంధువుతో కలిసి నిడదవోలు దేవాలయానికి వెళ్లారు. చాగల్లు మండలం ఎస్.ముప్పవరం గ్రామానికి వచ్చేసరికి వెనక కూర్చున్న గంగమ్మకింద పడిపోయింది. తలకు బలమైన గాయాలు కావడంతో నిడదవోలు ప్రభుత్వాసుపత్రి తరలించారు. అక్కడి నుంచి రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గంగమ్మ మృతి చెందినట్టు ఎఎస్‌ఐ ఎస్‌కె.హుస్సేన్ తెలిపారు.



వంతెన వద్ద మాట్లాడుతున్న హక్కుల సంఘం నాయకులు

పిఠాపురం-సామర్లకోట రోడ్డును నిర్మించాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

నాలుగేళ్లుగా పూర్తిగా శిథిలమై రాకపోకలకు అవకాశం లేకుండా ఉన్న సామర్లకోట -పిఠాపురం రోడ్డును పూర్తి స్థాయిలో నిర్మించాలని జిల్లా మానవ హక్కుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సామర్లకోట పిఠాపురం రోడ్డులో గత 4 సంవత్సరాల క్రితం కూలిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తిచేసినందుకు అభినందనలు తెలుపుతున్నామని జిల్లా మానవ హక్కుల సంఘ అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అప్పలకొండ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం పూర్తయినా రక్షణ గోడ నిర్మాణం చేపట్టక పోవడం, అప్రోచ్ రోడ్డు వేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారని దీనిపై జిల్లా కలెక్టర్‌కు, ఆర్ అండ్ బి మంత్రికి విన్నవించగా వారు వెంటనే స్పందించి పూర్తిస్థాయిలో పనులు పూర్తిచేశారన్నారు. సామర్లకోట పిఠాపురం మధ్య త్వరలో ఆర్‌టిసి బస్సులు నడిపేందుకు త్వరలో చర్యలు తీసుకొనున్నట్లు ఆర్‌టిసి ఉన్నతాధికారులు ప్రకటించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. సత్వరమే రోడ్డు పనులు చేపట్టి, ఆర్‌టిసి బస్సుల రాకపోకలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కుంచే నానిబాబు, జుత్తుక అప్పారావు, ఎం.డీ వలీబాషా తదితరులు పాల్గొన్నారు.

తాపేశ్వరం - ద్వారపూడి రోడ్డు పనులు

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరం - ద్వారపూడి రోడ్డు పనులు ఇటీవల పునఃప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు సుమారు 1200 మీటర్ల మేర ఒకవైపు రోడ్డు శుభ్రపరిచినట్లు రోడ్డు భవనాల శాఖ ఎఇ సూర్యనారాయణ బుధవారం తెలిపారు. గురువారం నుంచి రోడ్డు బాగా దిగబడిన ప్రాంతాల్లో 4 అంగుళాలతో మొదటి లేయర్ వేసి తదనంతరం త్వరితిగతన రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు.



ముఖ్యమంత్రికి రాఖీ కడుతున్న ఎంపీ చింతా అనురాధ

సిఎం జగన్‌కు రాఖీ కట్టిన అమలాపురం ఎంపీ

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రాఖీపౌర్ణమి సందర్భంగా అమలాపురం ఎంపీ చింతా అనురాధ రాఖీ కట్టారు. బుధవారం కాకినాడ జిల్లా జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొనేందుకు సిఎం జగన్ వచ్చారు. ఈసందర్భంగా సిఎం జగన్‌కు హెలిప్యాడ్ వద్ద అమలాపురం ఎంపీ అనురాధ రాఖీ కట్టారు.



జెసిబి

నిరుపయోగంగా జెసిబి

ప్రజాశక్తి-అమలాపురం


అమలాపురం మున్సిపాలిటీలో జెసిబి చెత్త ఎత్తుతుంది. అయితే దీనిని నెల రోజులుగా మూలన పెట్టేశారు. ఇది రోడ్డు పై ఉండే చెత్తను నిరంతరం ఎత్తివేస్తుంది. మరమ్మతుల పేరిట భారీగా ఖర్చు చేశారు. అధికారులు ఏమనుకున్నారో తెలియదు గాని రూ.లక్షలాది విలువ చేసే ఈ వాహనాన్ని పక్కన పెట్టేశారు. జెసిబి నిరుపయోగంగా ఉండటంతో మున్సిపాలిటీలో ఎక్కడకక్కడ మూలల్లో చెత్త దర్శనమిస్తోంది.

'చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం'

ప్రజాశక్తి-కోటనందూరు, గండేపల్లి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి యనమల కృష్ణుడు అన్నారు. బుధవారం తుని రూరల్ డి.పోలవరంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిపాలన దక్షత గల నాయకుడు రాష్ట్రానికి ఎంతో అవసరం అన్నారు. అప్పులు ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే టిడిపికి ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా డి.పోలవరం సర్పంచ్ డాక్టర్ పలక సోమేశ్వరరావు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో పోల్నాటి శేషగిరి, మోటుకూరు వెంకటేష్, సొర్ల లోవరాజు, ఇ.సత్యనారాయణ, వంగలపూడి బుజ్జి పాల్గొన్నారు.

గండేపల్లి మండలం మల్లేపల్లిలో టిడిపి మండల అధ్యక్షులు పోతుల మోహన్‌రావు ఆధ్వర్యంలో బుధవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ మహిళల చైతన్య రథయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మహాశక్తి చైతన్య రథయాత్ర కమిటీ డాక్టర్ పాలూరి బోసు బాబు, దాపర్తి సీతారామయ్య, కంచుమర్తి రాఘవ హాజరై గ్రామంలో ఇంటింటికీ తిరిగి టిడిపి మేనిఫెస్టోను వివరివంచారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, సుంకవిల్లి రాజు, పోసిన ప్రసాద్, దిడ్డి శ్రీను, కాటేపల్లి భద్రరావు, చింతపల్లి భద్రరావు, తెలగ రెడ్డి ప్రకాష్, కొల్లు త్రిమూర్తులు, తెలగ రెడ్డి వీరభద్రరావు, తిప్పన సత్యవతి, పోలినాటి ధర్మానందకుమారి, నక్కిరెడ్డి సూర్యవతి పాల్గొన్నారు.



గండేపల్లిలో..



తునిలో..



ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

జి.మామిడాడ మండల సాధన కోసం ర్యాలీ

ప్రజాశక్తి-పెదపూడి

గొల్లలమామిడాడ గ్రామాన్ని ప్రత్యేక మండలంగా విభజించాలని పలు పార్టీలతో కలిసి ప్రజలు బుధవారం ర్యాలీ, మానవహారం చేపట్టారు. గొల్లలమామిడాడ, పైన, రాజుపాలెం, గంగ్రేడు, చింతపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు, అఖిలపక్షం వైసిపి, తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులంతా కలిసి ర్యాలీ, మానవహారాలు నిర్వహించారు. పెదపూడి మండలాన్ని రెండుగా విభజించి తొమ్మిది గ్రామాలను పెదపూడి మండలంగా తొమ్మిది గ్రామాలను గొల్లలమామిడాడ మండలంగా విడదీయాలంటూ గొల్లలమామిడాడ జిఆర్‌ఎస్‌ఎ ఫ్యామిలీ హెల్త్ క్లబ్ నుంచి మామిడాడ గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నేతలు మాట్లాడుతూ పెదపూడి మండలం నుంచి తొమ్మిది గ్రామాలను విడదీసి గొల్లల మామిడాడ మండలంగా ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఎన్నో ప్రయత్నాలు చేసి కోర్టులు చుట్టూ తిరిగారన్నారు. ఒక కోర్టులో నెగ్గితే మరో కోర్టులో అడ్డుకునేవారని చెప్పారు. గొల్లలమామిడాడ మండలంపై ఎవరూ తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దని కోరారు.

అన్నదానానికి రూ.2 లక్షల విరాళం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట పంచారామ క్షేత్రం కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి చెన్నైకు చెందిన ఎర్రబోలు సత్య జగన్నాథరావు, విజయ దంపతులు రూ.2 లక్షలు విరాళంను బుధవారం ఆలయ ఇఒ డి.నాగమల్లేశ్వరరావుకు అందచేశారు. ఆలయ నంది మండపంలో ఇఒకు దంపతులు చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ ఆధ్వర్యంలో ఆలయ పండితులతో దాత దంపతులకు ఆశీర్వచనాలు అందచేసి, ప్రసాదాలు, స్వామివారి చిత్రపటంను అందచేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురానికి చెందిన కర్రి వెంకటరాజు, ఆలయ అర్చకుడు సన్నిధిరాజు వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దాపురంలో క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న దొరబాబు

ప్రభుత్వాసుపత్రుల్లో క్యాంటీన్స్ ప్రారంభం

ప్రజాశక్తి-ఏలేశ్వరం, పెద్దాపురం

ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి ఆహా క్యాంటీన్ మంజూరైనట్లు నగర పంచాయతీ కమిషనర్ కెవి.కొండలరావు తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడిచే ఈ క్యాంటీన్‌ను గురువారం కాకినాడ ఎంపీ వంగా గీత, ఎంఎల్‌ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, ఛైర్‌పర్సన్ అలమండ సత్యవతి ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ క్యాంటీన్ ద్వారా రోగులు, వారి బంధువులకు నాణ్యమైన ఆహారం అందిస్తామన్నారు. మెప్మా ఆధ్వర్యంలో పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటుచేసిన ఆహా క్యాంటీన్‌ను బుధవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ప్రారంభించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ప్రోత్సాహంతో శ్రీలక్ష్మి స్వయం సహాయక సంఘం సభ్యులు ఈ క్యాంటీన్ ను నిర్వహిస్తారని మెప్మా సిఒలు తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు, వారి బంధువులకు తక్కువ ధరలకు ఈ క్యాంటీన్ ద్వారా ఆహార పదార్థాలను సరఫరా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు విడదాసరి రాజా, కట్టా రాజబాబు, కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ, మెప్మా సిఒలు శ్రీదేవి, ఉమాపార్వతి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

రెండు నెలలుగా కోటిపల్లి రేవులో నిలిచిన ప్రయాణాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

జూలై నెలలో గోదావరికి వచ్చిన వరదలు కారణంగా కోటిపల్లి గోదావరి మూతపడింది. అమలాపురం తదితర కోనసీమ ప్రాంతాల నుంచి ద్రాక్షారామ కాకినాడ వెళ్లే ప్రయాణికులంతా ఈ రేవును ఉపయోగిస్తారు. కోనసీమ ముక్తేశ్వరం నుంచి పశువుల వ్యాపారులు సైతం కోటిపల్లి రేవునే ఉపయోగిస్తారు. దీంతో దగ్గర దారి కావడంతో కోటిపల్లి రేవు నిత్యం ప్రయాణికులతో కిటకిటలాడుతుంది. వరదల కారణంగా మూసిన రేవును రెండు నెలలైనా తెరవకపోవడంతో ప్రయాణికులు అమలాపురం యానం మీదగా చుట్టు తిరిగి రావాల్సి వస్తుంది లేదా రావులపాలెం నుంచి మండపేట మీదగా ద్రాక్షారామ కాకినాడ చేరుకోవాల్సి వస్తుంది. రేవును వెంటనే పునరుద్ధరించి ప్రయాణాలు కొనసాగించాలని పరిసర ప్రాంతాల ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.



కోటిపల్లి రేవు

అయిదు నెలలైనా జరగని వేలం

కోటిపల్లి రేవుకు ప్రతి ఏట మార్చిలో మండల పరిషత్తు బహిరంగ వేలం నిర్వహిస్తుంది. ఈ ఏడాది అయిదు నెలలు గడిచినా వేలం జరగకపోవడం విశేషం. జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో గల కోటిపల్లి రేవుకు మే నెలలో వేలం నిర్వహించిన ఆశించిన స్థాయిలో టెండర్లు దక్కలేదు దీంతోపాటు ఆయుదావేశారు. పాటకు ఎవరూ ముందుకు రాక పోవడంతో మళ్లీ బహిరంగ వేలం నిర్వహిస్తామని అధికారులు చెప్పినప్పటికీ నేటికీ అమలు కాలేదు.

ఎంపిడిఒ వివరణ

కోటిపల్లి రేవు ఐదు నెలలుగా బహిరంగ వేలం నిర్వహించకపోవడంతో కె.గంగవరం మండల పరిషత్ అధికారి ఎం.శ్రీనివాస్‌ను వివరణ కోరగా తాము ప్రభుత్వ అధికారులకు రెండవసారి బహిరంగ వేలం నిర్వహించేందుకు అనుమతి కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. సెప్టెంబర్ లో అనుమతులు వచ్చిన వెంటనే తిరిగి బహిరంగ వేలం నిర్వహిస్తామని తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం రేవును వెంటనే పునరుద్దరించి ప్రయాణాలు కొనసాగించాలని పరిసర ప్రాంతాల ప్రజలు ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.

కిడ్నీ బాధితునికి రూ.10 వేల సాయం

ప్రజాశక్తి-అమలాపురం

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి వికలాంగుల సంక్షేమ సంఘం పినిపే గ్రంధి ఫాలోవర్స్ కువైట్ ఎన్నారై గ్రూప్ బుధవారం రూ.10వేల సాయం అందజేశారు. వివరాలు ఇవి.. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నరసాపురానికి చెందిన సురేంద్ర అమలాపురంకిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వికలాంగుల సంక్షేమ సంఘం పినిపే గ్రంధి ఫాలోవర్స్ కువైట్ ఎన్నారై గ్రూప్ బాధితుడిని ఆర్థికంగా ఆదుకోవాలని, రూ.10వేల సహాయం కిమ్స్ ఆస్పత్రి వద్ద బాధితునికి అందజేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు ఒంటెద్దు వెంకన్న నాయుడు రూ.4 వేలు ఆర్థిక సహాయం పినిపే గ్రంధి ఫాలోవర్స్ కువైట్ ఎన్ఆర్ఐ గ్రూపు వ్యవస్థాపకులు మోకా సువర్ణరాజు రూ.6వేలు ఆర్థిక సహాయం మొత్తం రూ.10వేలు కిడ్నీ బాధితుడికి అందజేశారు. ఆర్థికసాయాన్ని వడ్డీల సంఘం గౌరవాధ్యక్షులు నగబేరి కష్ణమూర్తి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వికలాంగులసంక్షేమ సంఘం అధ్యక్షులు నాగవరపు పరుశురాముడు చేతుల మీదుగా ఈ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పాడి నాగరాజు, పెనుమాల నాగరాజు, బొంతు శ్రీనివాసు, నిమ్మకాయల సురేశ్, సాధనాల విఘ్నేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.




ఆర్థికసాయం అందజేస్తున్న దాతలు

'వూటుకూరి'కి ఘన సత్కారం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు, రాష్ట్ర వీవర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన కోనసీమ దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వూటుకూరి సుబ్రమణ్య స్వామిని పుల్లేటికుర్రు దేవాంగ ప్రముఖులు బుధవారం సత్కరించారు. ఈలో కారుపర్తి నాగమల్లేశ్వరరావు సిద్ధాన్ని, దైవపు నందయ్య, బల్ల పుల్లేశ్వరరావు, మావూరి వీరవెంకటసత్యన్నారాయణ, బల్ల వెంకటసుబ్బారావు, పిచ్చిక విశ్వేశ్వరరావు, గుంటూ ఫణి ప్రసాద్, పిచ్చిక శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



వూటుకూరి సుబ్రమణ్య స్వామిని సత్కరిస్తున్న పెద్దలు

అమ్మవారికి బంగారం, వెండి ఆభరణాల బహూకరణ

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

అంగరలో కొలువై ఉన్న కమ్మవారి మధ్యాహ్నపు అమ్మవారికి బుధవారం బంగారం, వెండి, ఆభరణాలు దాతలు బహూకరించారు. కాకినాడకు చెందిన వోగిరాల వెంకటేశ్వరరావు,వెంకట లక్ష్మీ మహేశ్వరి దంపతులు 10 గ్రాముల బంగారు త్రినేత్రం, బొట్టు, కేజీ 10 గ్రాముల వెండితో అమ్మవారి చేతి హస్తం, కుంకుమ భరిణి, మొత్తం రూ.లక్షా70వేలు విలువగల ఆభరణాలను అమ్మవారి ఆలయంలో అందజేసినట్లు వారు తెలిపారు.

యానాం వార్తలు



కృష్ణభగవాన్‌కు నివాళులర్పిస్తున్న ఎంఎల్‌ఎ అశోక్

సూర్యభగవాన్ కు నివాళులు

ప్రజాశక్తి -యానాం

విశాఖజిల్లా అనకాపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన దొమ్మేటిపేటకు చెందిన దొమ్మేటి కృష్ణసూర్యభగవాన్ మృతదేహానికి ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఘనంగా నివాళులర్పించారు. బుధవారం ఆయన దొమ్మేటిపేట భగవానం ఇంటికి వెళ్లి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. కృష్ణభగవాన్ భౌతికదేహానికి పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తదితరులు ఘనంగా నివాళులర్పించారు.



కొలతలు తీసుకుంటున్న సిబ్బంది

ఉపకరణాల పంపిణీకి వికలాంగుల గుర్తింపు

ప్రజాశక్తి - యానాం

కోల్కతాకు చెందిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకోమోటార్ డిజెబిలిటీస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని వికలాంగులకు సహాయపరికరాల పంపిణీ కోసం బుధవారం గుర్తింపు శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ లంకే ప్రసన్న మాట్లాడుతూ వికలాంగులకు అవసరమైన సహాయపరికరాలను భారతప్రభుత్వ సామాజిక, న్యాయ, సాధికార మంత్రిత్వ శాఖ సహకారంతో ట్రైసైకిల్స్, వీల్‌ఛైర్స్ అంది స్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ డైరెక్టర్ ఎస్‌పి రెడ్డి, డాక్టర్ గంగాధ రరావు, అమర్ బిస్వాస్, దీపి మిత్రా ఉన్నారు.